ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 25.07.2024 సమయం: 07:05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, బ్రిటన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసేందుకు రెండు వైపులా జరుగుతున్న యత్నాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా రెండు దేశాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.
2. 2024-25 కేంద్ర వార్షిక బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపరని శాసనసభ తీర్మానం చేసింది.
3. రిజర్వేషన్ల వ్యతిరేక అల్లర్లతో అట్టుడికిన బంగ్లాదేశ్‌లో ప్రశాంత పరిస్థితులు నెలకొన్నాయి.
4. పారిస్ లో జరుగుతున్న ఒలింపిక్స్ పోటీలకు భారత్ సిద్ధమైంది. ఒక రోజు ముందుగానే భారత అథ్లెట్లు బరిలో దిగబోతున్నారు.

--------------------------------

**MORN. JAISHANKAR - UK FOREIGN SECY**

బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ లామీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కొత్త ఢిల్లీలో సమావేశమై చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసేందుకు జరుగుతున్న యత్నాలను మోదీ ప్రశంసించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా రెండు దేశాలకు ప్రయోజనం చేకూరుతుందని

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. మరోవైపు ప్రపంచ సమస్యలపై కలిసి పని చేయడంలో భారత్, బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ముఖ్యమని విదేశాంగ మంత్రి డా.ఎస్. జైశంకర్ అన్నారు. కొత్ ఢిల్లీలో ఆయన బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ తో సమావేశమై చర్చలు జరిపారు.

**NSD**

-------------------------

**TELANGANA-RESOLUTION**

2024-25 కేంద్ర వార్షిక బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. తీర్మానంపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ... తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు, ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం 2014లో ఇచ్చిన హామీలన్నీ కేంద్రం అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి కేంద్ర ప్రభుత్వం వివక్ష ధోరణి కొనసాగిస్తోందని పేర్కొన్నారు. పార్లమెంట్ సాక్షిగా చేసిన విభజన చట్టంలో పేర్కొన్న హామీలను అమలు చేయకపోవడం వల్ల తెలంగాణ ప్రగతిపై తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27వ తేదీన జరగబోయే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణలో గత డిసెంబర్ లో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత పలుమార్లు ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు – ప్రధానమంత్రిని, కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం కోసం అభ్యర్ధనలు అందజేశారని గుర్తు చేశారు. వీటిని పట్టించుకోకుండా కేంద్రం

చూపించిన వివక్ష పట్ల ఈ సభ తీవ్ర అసంతృప్తిని, నిరసనను తెలియజేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగేటట్టు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర శాసనసభ తీర్మానాన్ని చేసింది.

**NSD**

------------------------------

## L.S BUGDET DISCUSSIONS

లోక్‌సభలో 2024-25 కేంద్ర బడ్జెట్‌పై చర్చను కాంగ్రెస్ కు చెందిన కుమారి సెల్జా ప్రారంభిస్తూ.. దేశంలో నానాటికి నిరుద్యోగ సమస్య పెరుగుతోందని, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. హర్యానాలో నిరుద్యోగం గురించి కూడా మాట్లాడారు. అగ్నివీర్ పథకంపై ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, కూలీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపిస్తూ..ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులపై MSP కల్పించాలని, రోజువారీ కూలీలకు కనీస వేతనంగా 400 రూపాయలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. చర్చలో పాల్గొన్న బిజెపికి చెందిన బిప్లబ్ కుమార్ దేబ్ మాట్లాడుతూ.. 2014లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్రమోదీ నాయకత్వంలో ఆర్థిక వ్యవస్థ- పారదర్శకంగా మారిందని అన్నారు. 2024-25లో ఆర్థిక సర్వేలో జీడీపీ వృద్ధి 6.5 శాతం నుంచి 7 శాతానికి పెరిగినట్లు అంచనా వేసినట్లు చెప్పారు.  2023-24తో పోలిస్తే బడ్జెట్‌లో మూలధన వ్యయం 18 శాతం కంటే ఎక్కువ.. అంటే మౌలిక సదుపాయాలు, ఉపాధిపై ఎక్కువ దృష్టి సారించినట్లు దేబ్ చెప్పారు. ఆర్థిక రంగాలలో నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ఇది సాధ్యమైందని ఆయన అన్నారు.

సమాజ్‌వాదీ పార్టీకి చెందిన వీరేంద్ర సింగ్ మాట్లాడుతూ... కేంద్రబడ్జెట్‌లో ఉత్తరప్రదేశ్‌ను కేంద్రప్రభుత్వం విస్మరించిందని, ఇది సమాఖ్యవిధానంపై దాడి వంటిదని ఆరోపించారు. చర్చలో పాల్గొన్న TMC MP అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ... నిరుద్యోగం, నోట్ల రద్దు, ప్రతిపక్ష నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగం వంటి అంశాలపైనా, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఇటీవలి రైలు ప్రమాదాలను ప్రస్తావిస్తూ, రైల్వే భద్రత గురించి బడ్జెట్‌లో ప్రస్తావించలేదని బెనర్జీ అన్నారు. ఇది పేదల వ్యతిరేక బడ్జెట్ అని ఆయన ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌లో తమిళనాడును కేంద్రం విస్మరించిందని డీఎంకే నేత దయానిధి మారన్ ఆరోపించారు.

**NSD**

-------------------------------

**BANGLADESH-NORMALCY**

రిజర్వేషన్ల వ్యతిరేక అల్లర్లతో అట్టుడికిన బంగ్లాదేశ్‌లో ప్రశాంత పరిస్థితులు నెలకొన్నాయి. రిజర్వేషన్లను సుప్రీంకోర్టు కొట్టేయడంతో ఆ దేశ యూనివర్సిటీల్లో వారం రోజులుగా నెలకొన్న అలజడి సద్దుమణిగింది. రోడ్లపై ట్రాఫిక్ సాధారణ స్థితికి వచ్చింది. బ్యాంకులు, దుస్తుల పరిశ్రమలు తెరుచుకున్నాయి. ఇంటర్నెట్ సర్వీసులను పునరుద్ధరించారు. మొబైల్ ఫోన్లు పని చేస్తున్నాయి. ఢాకాతోపాటు ఇతర నగరాల్లో కర్ఫ్యూను సడలించారు. అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులను పునరుద్ధరించారు. విద్యా సంస్థలను తెరవలేదు. వీధుల్లో సైన్యంతోపాటు పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

**NSD**

-----------------------------

**GAZA-NETANYAHU VISIT US**

హమాస్‌తోపాటు ఇరాన్ మద్దతిస్తున్న సాయుధ గ్రూపులపై పోరాటానికి మద్దతివ్వాలని అమెరికా కాంగ్రెస్‌కు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు విజ్ఞప్తి చేశారు. ఈ పోరాటంలో అమెరికా, ఇజ్రాయెల్ కలిసి పని చేయాల్సిందేనని అభిప్రాయపడ్డారు. సభ లోపల డెమోక్రాట్లు, సభ బయట వేల మంది ఆందోళనకారుల నిరసనల మధ్య క్యాపిటల్ హిల్‌లోని అమెరికా కాంగ్రెస్‌లో ఆయన మాట్లాడారు. ఇది జాతుల మధ్య యుద్ధం కాదని, ఆటవికానికి, నాగరిక సమాజానికి మధ్య యుద్ధమని ఆయన చెప్పారు. ఇజ్రాయెల్‌వైపు అమెరికా నిలవాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో ఇరాన్ ఉగ్రవాద చర్యలు అమెరికా, ఇజ్రాయెల్, అరబ్ స్నేహదేశాలకు ఇబ్బందికరంగా మారాయన్నారు. తన దేశాన్ని రక్షించుకునేందుకు, తన దేశ ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేందుకు అమెరికాకు వచ్చినట్లు నెతన్యాహు తెలిపారు. సభలో ఆయనకు తొలుత స్పీకర్ మైక్ జాన్సన్‌తోపాటు రిపబ్లికన్ సభ్యులు స్వాగతం పలికారు. ఆయన ప్రసంగం ప్రారంభించగానే లేచి నిల్చుని చప్పట్లతో అభినందించారు. 50 మంది డెమోక్రాట్లు, స్వతంత్ర సభ్యుడు బెర్నీ శాండర్స్.. నెతన్యాహు ప్రసంగాన్ని బహిష్కరించారు. ముందుగా నిర్ణయించిన కార్యక్రమాల కారణంగా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఈ సమావేశానికి రాలేదు. కొంత మంది సభ్యులు గైర్హాజరయ్యారు. అమెరికా అధ్యక్షుడు బైడెన్, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌తో నెతన్యాహు భేటీ అవుతారు. ట్రంప్‌ను కూడా కలుస్తారు. మరోవైపు గాజాలో ఇజ్రాయెల్ బలగాల దాడులు కొనసాగుతున్నాయి. ఖాన్ యునిస్ ప్రాంతంలో ఈ దాడులు కొనసాగుతున్నాయి. గత 24 గంటల్లో 55 మంది చనిపోయినట్లు గాజా అధికారులు తెలిపారు.

**NSD**

-----------------------

**EVE NEPAL AIRCRAFT CRASH**

నేపాల్‌లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో జరిగిన ఘోర ప్రమాదంలో 18 మంది మృతిచెందారు. కాఠ్‌మాండూ నుంచి పోఖారాకు బయల్దేరిన బంబార్డియర్ సీఆర్‌జే 200 విమానం బుధవారం ఉదయం టేబుల్ టాప్ రన్‌వేపై నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయింది. ఆపై విమానంలో మంటలు చెలరేగడంతో 15 మంది అక్కడికక్కడే మృతి చెందారు.

**NSD**

-----------------------

**REV. PARIS OLYMPICS**

పారిస్ లో జరుగుతున్న ఒలింపిక్స్ సమరానికి భారత్ సిద్ధమైంది. పారిస్ క్రీడల అధికారిక ఆరంభోత్సవం కంటే ఒక రోజు ముందుగానే భారత అథ్లెట్లు బరిలో దిగబోతున్నారు. మెరుగైన సీడింగ్ లక్ష్యంగా ర్యాంకింగ్ రౌండ్లో భారత ఆర్చర్లు తలపడబోతున్నారు. పురుషుల్లో బొమ్మదేవర ధీరజ్‌తో పాటు తరుణ్‌దీప్ రాయ్, ప్రవీణ్ జాదవ్, మహిళల్లో దీపిక కుమారి, అంకిత భకత్, భజన్ కౌర్ పోటీపడనున్నారు. ఈ క్వాలిఫికేషన్ రౌండ్లో టాప్-10లోపు చోటు దక్కించుకుంటే సులువైన డ్రా పొందొచ్చు. ప్రతి ఆర్చర్‌కు 72 బాణాలు విసిరేందుకు అవకాశముంటుంది. 53 దేశాల నుంచి 128 మంది ఆర్చర్లు ఉత్తమ సీడింగ్ కోసం పోటీపడనున్నారు. ఆర్చర్ల వ్యక్తిగత ప్రదర్శన ఆధారంగానే టీమ్ సీడింగ్ కూడా కేటాయిస్తారు.

**NSD**

----------------------------

**IMD-WEATHER**

రాగల రెండు రోజుల్లో గుజరాత్, కోంకణ్, గోవా, మహారాష్ట్రలో అత భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. మధ్య భారతంలో బారీ మనుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

**NSD**

-------------------------------

**SANJIO :: MEENU EP-I 24.07.2024**

**TELANGANA-RESOLUTION**

Telangana state Assembly today unanimously passed a resolution stating that injustice meted on the state in the Annual Budget 2024-25 presented yesterday in Parliament. The Assembly has expressed unhappiness and condemned the stated discriminatory approach of the Centre towards Telangana in allocations. The Assembly demanded the Centre to revise the budget allocations and fulfil all assurances it gave to the state. Chief Minister A Revanth Reddy has proposed the resolution. Replying to the discussion held in the assembly, the Chief Minister demanded that all the assurances given to Telangana in the Andhra Pradesh Re-organisation Act 2014 should be implemented. <>**M S Lakshmi/Hyderabad/MAIL/1802HRS.**

**PARAS MP-II**
**25.07.2024**
**REV. PARIS OLYMPICS**

In the Paris Olympics 2024, India's journey will begin today, a day before the Opening Ceremony. Archers Deepika Kumari, Ankita Bhakat, Bhajan Kaur, and B. Dhiraj, along with Tarundeep Rai and Pravin Jadhav, will compete in the individual ranking round. The Indian contingent aims to break Olympics medal drought in archery.

The women’s ranking round will commence at 1 p.m today followed by the men’s ranking round at 5:45 p.m. IST in Paris.

The remaining stages will be held from July 28 to August 4. After the ranking rounds, the competition will shift to a matchplay phase.

India will compete in all five archery events in Paris: men’s and women’s teams, individual, and mixed categories. In total, 128 athletes have qualified for archery at the Paris games, 64 women and 64 men. The Ranking rounds rules provide all qualifiers with 72 arrows, with a target placed 70 meters away. <><>

SANYUKTA/CB/NET/0615 HRS

**PARAS MP-I**

**25.07.2024**

**MORN. JAISHANKAR - UK FOREIGN SECY**

External Affairs Minister Dr S Jaishankar said that India - UK bilateral relationship is very important and has enormous possibilities. In his meeting with UK Foreign Secretary David Lammy in Delhi yesterday, Dr Jaishankar emphasized that both countries have a big global presence in different ways. He said, it is important that India and the UK work together on global issues and in global platforms.

**(S/B DR JAISHANKAR - https://x.com/DrSJaishankar/status/1816130900574306439 )**

**<><>Suparna/0434 HRS**

**SANJIO EP-II 24.07.2024**

**GAZA-NETANYAHU VISIT US**

Israeli forces today carried out new raids in the Gaza Strip, hours before Prime Minister Benjamin Netanyahu was due to address the U.S. Congress. Local Residents said the latest Israeli attacks destroyed homes in towns east of Khan Younis in southern Gaza and thousands of people were forced to head west to seek shelter.

Gaza health officials said Israeli military strikes in the past 24 hours had killed at least 55 people. The latest casualties in a war that health authorities say has killed more than 39,000 Palestinians, so far.

The Israel leader was due to address Congress later today and to meet President Joe Biden at the White House. Republican presidential candidate Donald Trump said he would meet Netanyahu in Florida tomorrow.

**<><><> AFZAL/ NET/ 1936 HRS**

**SANJIO :: MEENU EP-II 24.07.2024**

**BANGLADESH-NORMALCY**

In Bangladesh, the life of the people today started returning to normalcy as the national holiday ended and the government relaxed curfew, imposed to control violence since last Friday night, for seven hours (from 10am to 5pm).

All the public and private establishments, including garment factories, banks and stock exchanges, have been reopened and employees and workers have joined their respective works spontaneously since the morning.

Most of the apparel factories, particularly situated in Dhaka and nearby districts, have been reopened following a meeting of the country's business leaders with Prime Minister Sheikh Hasina on Monday.

Members of the law enforcing agencies remain vigilant at different points of the city to thwart any unpleasant incident, reports Bangladesh Sanghbad Sangtha.

Broadband internet was restored to specific areas, including diplomatic and commercial zones, on Tuesday after five days of outage. But social networking site facebook and free video sharing website YouTube are yet to be opened.

After massive violence on Thursday and Friday over quota reform, the Bangladesh government on Friday midnight had declared curfew across

the country for an indefinite time and deployed an army to assist civilian administration. In the last week, at least 160 people, including three journalists and a few police perssonal have lost their lives while thousands got injured, many of them were seriously injured. Due to the imposition of nationwide curfew and internet blackout, common people, travellers, daily wagers, and the fragile economy of Bangladesh suffered a lote.

On Monday, Bangladesh Prime Minister Sheikh Hasina accused Bangladesh Jamaat-e-Islami group and the opposition Bangladesh Nationalist Party (BNP) for trying to carry out terrorist activities during the curfew. She warned that the government will not spare the "BNP-Jamaat Clique" this time so easily like in the past.

More than 2500 people, many of them opposition activists and leaders, have been arrested across the country in the last four days, according to police.

After deployment of armed forces, violent clashes reduced and the situation came under control, still it will take time for the situation to become normal, said Army Chief General Waker-Uz-Zaman on Monday. The Army chief on Tuesday called on the president of Bangladesh Mohammed Shahabuddin at Bangabhaban in Dhaka and during that he said that soldiers will patrol the streets until the return of normalcy in the country, the president's press secretary told media.<>**Navalsang Parmar/ Dhaka/MAIL/2049 HRS.**

**SANJIO :: MEENU EP-II 24.07.2024**

**EVE NEPAL AIRCRAFT CRASH**

Eighteen people onboard have died in the 9 N AME flight of Saurya Airlines crashed while departing from Kathmandu to Pokhara this morning.

While taking off, it fell into a ditch in the east of the 'runway' of the Tribhuvan International Airport and crashed to catch fire immediately. According to the Civil Aviation Authority of Nepal, 18 people of 19 on board died. It said, bodies were taken to the Tribhuvan University Teaching Hospital (TUTH). The flight captain Manish Ratna Shakya who was rescued is currently receiving treatment at KMC Hospital at Sinamangal.

Prime Minister K P Sharma Oli and Home Minister Ramesh Lekhak reached the Tribhuvan International Airport, Kathmandu after the crash today. Prime Minister KP Sharma Oli has expressed sorrow over the death of people. **<>Sweta Singh/Kathmandu/MAIL/2041 HRS.**